హ్యాపీ న్యూ ఇయర్..

ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు

మహబూబాబాద్ రూరల్: ఎమ్మెల్సీ రవీందర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 1: న్యూ ఇయర్ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆనందంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం ఇళ్ల వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. బానోత్ రవికుమార్, మంగళంపల్లి కన్న, జేరిపోతుల వెంకన్న, రామకృష్ణ, వెంకటాద్రి, మడత వెంకన్న, దేవేందర్‌చారి, కరుణాకర్‌రెడ్డి, రాజేందర్, ప్రసాద్ పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను బీఆర్‌ఎస్ నర్సింహులపేట నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లిలోని తన స్వగృహంలో కలిసిన బీఆర్‌ఎస్ నాయకులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మాజీ జడ్పీటీసీ శారద రవీందర్, మున్సిపాల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర రవికుమార్ పాల్గొన్నారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలోని స్వగృహంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలువురు శాలువాలతో సన్మానించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, మాజీ ఎంపీపీలు అరుణరాంబాబు, వెంకన్న, మాజీ జడ్పీటీసీ శారదా రవీందర్, శ్రీనివాస్, ఆయూబ్‌పాషా ఉన్నారు. దంతాలపల్లి మండలంలో యువత పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. డోర్నకల్ మున్సిపాలిటీలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొర్రూరు, పెద్దవంగర బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు సీతారాములు, ఐలయ్య, జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్నఅంజయ్య, మాజీ దేవస్థాన చైర్మన్ రామచంద్రశర్మ, నాయకులు సోమేశ్వరరావు, శ్రీనివాస్, సంజయ్, రఘు, దామోదర్‌రెడ్డి, రవి, రాము, వీరన్న, కృష్ణమూర్తి, వెంకన్న, భిక్షపతి, అంకూస్ పాల్గొన్నారు.

మరిపెడ: జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావుతో బీఆర్‌ఎస్ నాయకులు

నర్సింహులపేట: మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో బీఆర్‌ఎస్ నాయకులు

తొర్రూరు : బీఆర్‌ఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పార్టీ శ్రేణులు

చెవిలో పూలు పెట్టుకుని నిరసన

మహబూబాబాద్ రూరల్, జనవరి 1 : సీఎం రేవంత్ రెడ్డి తమ సమస్యలు పరిష్కరించకపోవడంపై పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లోని శిబిరంలో సమగ్ర శిక్షా (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు బుధవారం చెవుల్లో పూలు పెట్టుకొని వినూతన నిరసన తెలిపారు. న్యూ ఇయర్ ప్రారంభ ఉత్సవాలు జరుపుకోకుండా ఉద్యోగులు పిల్లలు, కుటుంబ సభ్యులతో నిరసనలో పాల్గొన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళీ వీరన్న మాట్లాడారు. ప్రభుత్వం రెండు సార్లు పిలిచి చర్చలు చేసినా విఫలమైనట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలకు ఈ నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. టీపీటీఎఫ్ నాయకులు మద్దతు తెలిపి, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు సరస్వతి, మున్నీ, నీలిమ, ప్రభాకర్, గణేశ్, వీరస్వామి పాల్గొన్నారు.

చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

కేటీఆర్‌ను కలిసిన విద్యార్థి నాయకుడు

ఇనుగుర్తి, డిసెంబర్ 1: బీఆర్‌ఎస్, జాగృతి రాష్ట్ర నాయకుడు, మండలంలోని చిన్ననాగారానికి చెందిన డాక్టర్ నలమాస శ్రీకాంత్‌గౌడ్ బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కేటీఆర్‌తో కరచాలనం చేస్తున్న శ్రీకాంత్‌గౌడ్

అనారోగ్యంతో వ్యక్తి మృతి

డోర్నకల్, జనవరి 1: మండలంలోని ముల్కలపల్లిలో ఓ వ్యక్తి అనారోగ్యంతో బుధవారం హఠాత్తుగా మృతిచెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కన్నెగుండి రమేశ్(30), మౌనికతో 12ఏళ్ల క్రితం వివాహమైంది. వీరిద్దరికి మూడేళ్ల కూతురు సాహితి ఉండగా, నాలుగు రోజులు క్రితం మౌనిక మరో ఆడ శిశువుకు జన్మనించింది. కాగా, బుధవారం ఉదయం రమేశ్ ఒక్కసారిగా అనారోగ్యానికి గురై మృతిచెందాడు. దీంతో కుటుంబం, గ్రామంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు కంటతడి పెట్టించాయి.

రోదిస్తున్న మృతుడి భార్య, బంధువులు

బెల్ట్ షాపులను రద్దు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 1 : పట్టణంలో మద్యం బెల్ట్ షాపులను రద్దు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు మందు ఎప్పుడు పడితే అప్పుడు లభించడం వల్ల మద్యానికి బానిసై చెడు మార్గం వైపు వెళ్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. బెల్ట్‌షాప్‌ల వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చీపిరి యాకయ్య, హేమనాయక్, భాగ్యమ్మ, ఉపేంద్ర, శ్రీనివాస్, దేవేందర్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కురవి, జనవరి 1: మండలంలోని తట్టుపల్లికి చెందిన బోనాల కళమ్మ(30) ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మంగళవారం మృతిచెందింది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. డిసెంబర్ 20వ తేదీ ఇంటివద్ద కట్టెలపొయ్యిపై వంట చేస్తుండగా ఆమె ధరించిన నైటీకి మంటలు అంటుకున్నాయి. ఈ క్రమంలో ఆమెకు కాలిన గాయాలయ్యాయి. ఆర్పేందుకు ప్రయత్నించిన భర్త రవి చేతులు కూడా కాలి స్వల్పంగా గాయాలయ్యాయి. ఆమెను చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ డిసెంబర్ 31న మృతిచెందింది. మృతురాలి తమ్ముడు దాసరి మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి

కురవి(సీరోలు), జనవరి 1: మండల కేంద్రానికి చెందిన ముడుసు విజయ్‌బాబు(36) తన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి ఈతరాక మృతిచెందాడు. సొంత భూమిలో బావి అంచున పనిచేస్తూ ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. ఈత రాక బావి నీటిలో మునిగి మృతిచెందాడు. చాలాసేపైనా రాకపోవడంతో ముడుసు వీరన్న, సుకుమార్ బావి వద్దకు వెళ్లి చూడగా బావిలో మృతదేహం కనిపించింది. మృతదేహన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

డోర్నకల్, జనవరి 1: డోర్నకల్‌లో న్యూయర్ వేడుకల్లో ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వంశీధర్ తెలిపారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేస్తుండగా ముగ్గురు పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

అనారోగ్యంతో జీపీ కార్మికురాలు మృతి

ఎల్లమ్మ (ఫైల్)

తొర్రూరు, జనవరి 1: గ్రామ పంచాయతీ కార్మికురాలు అనారోగ్యంతో మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం జరిగింది. మండలంలోని నాంచారిమడూరుకు చెందిన సంకినేని ఎల్లమ్మ (61) గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మృతిచెందింది. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గుండాల సోమనరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జీపీ కార్మికురాలి కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. కారోబార్ రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు

ఆధార్ నమోదు చేస్తున్న సిబ్బంది

కేసముద్రం, జనవరి 1: పోస్టాఫీస్‌లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సుచేందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తపాల సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తోందని, అందులో భాగంగా నూతనంగా ఆధార్ సేవలు ప్రాంభించినట్లు తెలిపారు. సబ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్, బాబు, సాలయ్య, భూక్య సుధాకర్ ఉన్నారు.

ఇంగ్లిష్ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

మరిపెడ, జనవరి 1: జిల్లాలో ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాలు మెరుగుపరిచేందుకు ఆంగ్ల ఒలింపియాడ్, ఎలక్యూషన్ పోటీ పరీక్షలు ఈ నెల 3వ తేదీన మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి బయ్యగాని రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఎల్టా తెలంగాణ, ఎస్‌సీఆర్‌టీ తెలంగాణ, భారతి ఫౌండేషన్ సహకారంతో ఆంగ్లంలో విద్యార్థుల నైపుణ్యాన్ని అంచనా వేయడంతోపాటు భాష, సాహిత్యం, సమర్థమైన కమ్యూనికేషన్‌పై లోతైన అవగాహన ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో పాఠశాలల విద్యార్థులందరూ పాల్గొనాలని సూచించారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో మాట్లాడుతున్న డీటీవో జైపాల్‌రెడ్డి

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 1 : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీవో) జైపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా రవాణాశాఖ ఆఫీస్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెంట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని, మద్యం తాగి వాహనాలు నడపొద్దని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సీట్ బెల్ట్ ధరించని వారికి చట్టం అమలు గురించి తెలియజేయాలని, పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్, వెంకటరెడ్డి, రవాణాశాఖ సిబ్బంది, ప్రైవేట్‌స్కూల్ బస్సుడ్రైవర్లు పాల్గొన్నారు.

డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలి

మాట్లాడుతున్న డీఎం పద్మావతిరెడ్డి

తొర్రూరు, జనవరి 1: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీఎం పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం డిపోలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మాట్లాడారు. జనవరిలో ఉదయం పొగమంచు ఎక్కువగా కురుస్తున్నందున డ్రైవర్లు ఎలాంటి యాక్సిడెంట్లు కాకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. టూ వీలర్స్ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఉద్యోగి రోడ్డు సేఫ్టీ పాటిస్తూ ఓపికతో విధులు నిర్వర్తించాలని చెప్పారు. ఉద్యోగులు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎంవీఐలు సాయిచరణ్, వెంకట్‌రెడ్డి, ఎంఎఫ్ విజయ్‌కుమార్, ఎస్‌టీఐ రజితారెడ్డి, ఎల్‌హెచ్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరు మృతి

దంతాలపల్లి, జనవరి 1: పురుగుల మందు తాగిన ఓ వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన ఉత్తం సోమయ్య(65) మద్యానికి బానిసై భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే భార్యతో గొడవ పడి మనస్తాపం చెందాడు. డిసెంబర్ 24న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ డిసెంబర్ 31న రాత్రి మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై తెలిపారు.

సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు/ గార్ల, జనవరి 1: సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఒప్పంద ప్రకారంగా నగదు అందించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు వెలిశాల ప్రభాకర్ అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జారీ చేసిన జీవో ప్రకారం సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలకు క్వింటాళ్‌కు రూ.26కు బదులు రూ.29 ఇవ్వాలని కోరుతూ సమ్మె చేపట్టినట్లు తెలిపారు. వెంటనే హమాలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

తొర్రూరు: సివిల్ సప్లై గోదాం ఎదుట నిరవధిక సమ్మెలో కార్మికులు

గార్ల: నిరసన తెలుపుతున్న హమాలీ కార్మికులు

గార్ల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో హమాలీలు సమ్మె చేపట్టారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి వీరస్వామి మాట్లాడుతూ ఎగుమతులు, దిగుమతులకు నూతన కూలీరేట్లు అమలు చేయాలని, నూతన కూలీ రేట్ల జీవో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు సర్వయ్య, ముత్తయ్య, అంజీ, సునీల్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ కవిత బర్త్ డే వేడుకలు

- కేక్ కట్ చేసి సంబురాలు
- పలుచోట్ల అన్నదానాలు

మహబూబాబాద్ రూరల్: పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్సీ రవీందర్‌రావు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 1 : మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బర్త్ డే వేడుకలను పార్టీ శ్రేణులు బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణం ఇందిరానగర్ సెంటర్‌లో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ఎంపీ కవిత బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న, మహబూబ్‌పాషా, తేళ్ల శ్రీను, లునావత్ అశోక్‌నాయక్, మంగళంపల్లి కన్న, ఎండీ షఫీయుద్దీన్, మార్నేని రఘు, జేరిపోతుల వెంకన్న, రమేశ్, నరేష్ పాల్గొన్నారు.

డోర్నకల్ మసీద్ సెంటర్‌లో పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, వార్డు కౌన్సిలర్లు పోటు జనార్ధన్, శరత్‌బాబు, చంద్రశేఖర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీశ్ కుమార్‌గౌడ్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మారబోయిన రాంభద్రం, అజిత్‌మియా, కొత్త వీరన్న, కాలా యశోధర్ జైన్, కందుల మధు, చంటి, రాము, రహీం, రమేశ్, మల్లేశం, గౌస్, మోహన్‌రావు పాల్గొన్నారు.

కురవిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో కేక్ కట్ చేశారు. బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి, నూతక్కి నర్సింహారావు, సంగెం భరత్, చిన్నం భాస్కర్, మూడు శ్రీను, రాము, రమేశ్, సూర్య, సాంబశివరావు, వినోద్, దీపక్, వెంకన్న పాల్గొన్నారు.

బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంబురాలు జరిపారు. బయ్యారం, ఉప్పలపాడు అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు కుర్చీలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు శ్రీకాంత్‌నాయక్, గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, మురళీకృష్ణ, బండమీది సంపత్, జర్పుల శ్రీను, లక్ష్మణ్‌నాయక్, భద్రయ్య, రమేశ్, సందీప్ పాల్గొన్నారు.

నర్సింహులపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తిరెడ్డి, వీరారెడ్డి, రమేశ్, యాకన్న, వెంకటేశ్వర్లు, వీరస్వామి, జైపాల్‌రెడ్డి, విక్రమ్, రామన్న, సురేశ్, వెంకన్న, గౌస్, లక్ష్మణ్, యాదగిరి ఉన్నారు.

మరిపెడ మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు కేక్ కట్ చేసి మాజీ ఎంపీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నాయకులు రామడుగు అచ్యుత్‌రావు, మాజీ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మాజీ జడ్పీటీసీ శారదా రవీంద, పురపాలక చైర్మన్ సింధూర రవికుమార్, గుగులోత్ వెంకన్న, మున్సిపాల్ కౌన్సిలర్స్ ఎడ్లెలి పరశురాములు, హతిరాం, గణేశ్, లతీఫ్, మాక్సుద్, పానుగోత్ వెంకన్న, బాలజీ, ఎల్.వెంకన్న, వస్రం, భద్రయ్య, రాందాసు పాల్గొన్నారు.

మరిపెడ: మాజీ ఎంపీ కవిత బర్త్ డే కేక్ కట్ చేస్తున్న గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు

దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, యూత్ అధ్యక్షుడు వీరబోయిన కిషోర్ కుమార్, నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, గొడిశాల సంజీవ, మంగి రామ్మూర్తి, సురేష్, శ్రావణ్, వెంకన్న, భరత్, యాకన్న, నర్సయ్య, నాగేష్, ముత్తు, గణేశ్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లితోపాటు మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పటాకులు కాల్చి సంబురాలు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు మంగపతిరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి దారాసింగ్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్, గండి ఉప్పలయ్య, చెక్కల శ్రీను, మల్లయ్య, శ్రీరాములు, యాదగిరి, వెంకన్న, శ్రీను, ప్రవీణ్, నాగరాజు, హనుమయ్య, సురేష్, రమేశ్ ఉన్నారు.

ఇనుగుర్తిలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ డీకొండ వెంకన్న, మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, జాటోత్ అరుణా హరిచంద్, పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ ఎంపీటీసీ పింగిలి రజితా శ్రీనివాస్, యాకుబ్‌రెడ్డి, యూత్ నాయకులు బేతమల్ల మనోజ్, జక్కుల విజేందర్, గుండెబోయిన అశోక్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ కేసముద్రం మండల కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, కముటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, గుగులోత్ వీరూనాయక్, కొమ్ము రాహుల్, బిర్రు వెంకన్న, సంజీవ, బానోత్ వెంకన్న, బుర్ర కుమారస్వామి ఉన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు నల్లాని ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో కవితమ్మ ఆత్మీయ మిత్రురాలు హరిత తనయుడు నిహాల్ కేక్ కట్ చేశాడు. అంబేద్కర్ సెంటర్‌లో మహా అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేవశ్, రైతు జిల్లా సమితి మాజీ అధ్యక్షుడు భూక్య బాలాజీ, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బిక్కునాయక్, ఆకుల జగ్గయ్య, సొసైటీ వైస్ చైర్మన్ భోజ్యా, మాజీ సర్పంచ్‌లు నల్లాని నవీన్‌రావు, భీముడు, యాదగిరి పాల్గొన్నారు.

గూడూరు ప్రధాన కూడలి సమీపంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న, సీనియర్ నాయకులు కటార్ సింగ్, ఏదునూరి వెంకన్న, రహీం, భూక్య సురేష్, సంపంగి రాములు, బోడ ఎల్లయ్య, బత్తుల యాదగిరి, దోమ వెంకన్న, శ్రీనివాస్, నాగరాజు, వెంకన్న, కుమార్ పాల్గొన్నారు.


డోర్నకల్: మసీదు సెంటర్‌లో మాజీ ఎంపీ కవిత బర్త్ డే వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


నెల్లికుదురు: కేక్ కట్ చేసి తినిపిస్తున్న నిహాల్


కురవి: వీరభద్రస్వామి ఆలయ పరిసరాల్లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఇనుగుర్తి: కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

CHANGE OF NAME

★I, the undersigned VEMULA YUGENDHAR (New name) previously called VEMULA YUGENDER (Old name), S/o VEMULA SOMALINGAM R/o. H.No: 16-3-365, Flat no. 110, KVN Residency, Shanthinagar, Warangal-506002, TG, India and solemnly declare.
NTW-17435

WANTED

★నవ్యశ్రీ మహిళా వెల్ఫేర్ సొసైటీ వరంగల్ CBOలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన అకౌంటెంట్స్ కావలెను. NGO'sలో CBOలలో అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Qly: Commerce & Tally Accounting Package. సంప్ర: 9059149058, 9959209627.
NTW-00

CHANGE OF NAME

★I, BATCHU SHRAVANI, R/o. 13-2-213, Phatak Mohila, Mattewada, Warangal-506 002, TS. Changed My Name to SREERANGAM SHRAVANI, W/o. Sreerangam Krishna for all future purposes.
NT-337360

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337305

CHANGE OF NAME

★ Date Of Birth లో పేరు తప్పుగా పడింది VALLEPU ARUNTEJ కాని ఇప్పుడు VALLEPU MRUTHYUNJAI అని పెట్టుకుంటూన్నాము బాబుకి 7 సం॥ ఆధర్ కార్డు లేదు.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565